ఆదరణతో ఆదుకుంటాం..!

బీసీలతో నారా లోకేష్ ముఖాముఖి

ప్రజాశక్తి - గుడిపల్లి / శాంతిపురం

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జగన్మోహన్‌రెడ్డి బీసీలకు వెన్నుపోటు పొడిచారని, తాము అధికారంలోకి వస్తే ఆదరణ-2 తీసుకొచ్చి చేతివృత్తులను కాపాడతామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. రెండో రోజు పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ పీఇఎస్ మెడికల్ కాలేజీ సమీపంలో నిర్మాణంలో ఆగిపోయిన వాల్మీకి, కురుబ కమ్యూనిటీ హాల్స్‌ను పరిశీలించారు. వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా ఆపేసిందన్నారు. కమ్యూనిటీ హాల్లో బెల్టుషాపు నిర్వహిస్తూ ఆకతాయిల అడ్డాగా మారిపోయిందన్నారు. కార్పొరేషన్లకు ఒక్క లోన్ అందలేదని, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం ఆగిపోతే కురబ కార్పొరేషన్ ఛైర్మన్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల్లో భవనాల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

ఉదయం 11 గంటలకు పోడూరు గ్రామం వద్ద శాంతిపురం మండలంలోనికి ప్రవేశించింది. కడపల్లి సమీపంలోని శివపురం వద్ద బీసీల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ కులాలకు చెందిన పలువురు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందిస్తూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాగానే 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్‌ను 24 శాతానికి కుదించారన్నారు. ఫలితంగా 16వేల మంది స్థానిక సంస్థల్లో పోటీచేసే అవకాశాన్ని కోల్పోయారన్నారు. తాము ప్రమాదబీమాను 10 లక్షలకు పెంచుతామన్నారు. ఆదరణ-2 తీసుకొచ్చి పనిముట్లు ఇస్తామని చెప్పారు. అనంతరం కనుమలదొడ్డి మీదుగా మర్సనపల్లి వద్దకు వచ్చి భోజనం చేశారు. అనంతరం తులసినాయనపల్లి వద్ద మరోసారి బీసీలతో సమావేశమయ్యారు. సాయంత్రం ఆరు గంటలకు పెద్దబొమ్మనపల్లి వద్ద ఉన్న వాదులచెరువు సమీపంలో పాదయాత్రకు విరామం ప్రకటించారు. కొల్లు రవీంద్ర, అమరనాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఎంఎల్‌సి గౌనివారి శ్రీనివాసులు, మండల అధ్యక్షులు విశ్వనాథ్‌నాయుడు, సర్పంచి విజయరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఉదయ్‌కుమార్, నాయకులు నాగరాజు, మణి, శివశంకర్ పాల్గొన్నారు.

శాంతిపురంలో ముఖ్యనాయకులతో పాదయాత్రలో..

వృద్ధురాలి బాధలు వింటున్న లోకేష్..

ప్రభుత్వ డిగ్రీ విద్యార్థులతో...

'స్కాలర్‌షిప్స్ అందడం లేదు. విద్యాదీవెన, వసతి దీవెన అంటున్నారు తప్ప డబ్బులు రావడం లేదు. కొత్త కోర్సులు పెట్టారు కానీ ల్యాబ్‌లు ఏర్పాటుచేయలేదు. బస్సులు తగినన్ని లేక ఇబ్బందులు పడుతున్నాం.. తాగునీరు లేదు' అంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నారా లోకేష్ చెంత మొరపెట్టుకున్నారు. పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలియజేశారు.

గుడిపల్లిలో కాలేజీ సూడెంట్స్‌తో సెల్ఫీ..

విషమంగానే తారకరత్న ఆరోగ్యం

నారాయణ హృదయాలయ వైద్యులు వెల్లడి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: సినీ హీరో తారకరత్న ఆరోగ్యంపై బెంగుళూరులోని నారాయణ హృదయాలయ వైద్యులు హెల్త్ బులిటెన్‌ను శనివారం విడుదల చేవారు. అత్యంత విషమ పరిస్థితిలోనే తారకరత్నను శనివారం తెల్లవారుజామున ఆస్పత్రికి తీసుకొచ్చారన్నారు. వెంటనే అత్యవసర చికిత్స అందించామని, తారకరత్నకు ప్రస్తుతం వివిధ విభాగాల నిపుణుల సమక్షంలో వైద్యం అందిస్తున్నామని చెప్పారు. ఇప్పటికీ పరిస్థితి విషమంగానే ఉందని, రానున్న రోజుల్లో మరింత మెరుగైన వైద్యం అవసరమని చెప్పారు.

ఆస్పత్రికి చేరుకున్న చంద్రబాబు

తారకరత్న ఘటన విషయం తెలిసిన వెంటనే ఫోన్‌లో ఆరా తీసిన నారా చంద్రబాబునాయుడు, శనివారం సాయంత్రం ఏడు గంటలకు హైదరాబాద్‌నుంచి బెంగుళూరులోని నారాయణ హృదయాలయను చేరుకున్నారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా తారకరత్నకు హార్ట్ ఎటాక్ వచ్చిందని, కుప్పంలో అత్యవసర చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నారాయణ హృదయాలకు తరలించామన్నారు. వైద్యులు శాయశక్తులా కృషి చేస్తున్నారని, అబ్జర్వేషన్‌లో ఉంచారన్నారు. వైద్యులతో తాను స్వయంగా మాట్లాడానని, కోలుకోడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారన్నారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని, ప్రస్తుతం ఐసియులో చికిత్స కొనసాగుతోందని చెప్పారు.

ఆ యాత్రలన్నీ అధికారం కోసమే..!

ప్రజాదృష్టి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్రంలో మూడు బూర్జువా పార్టీలు విభజన హామీల అమలుకై ఢిల్లీ యాత్ర చేపట్టలేదు.. ప్రత్యేక హోదాను సాధించడంలో నిరాహారదీక్ష చేపట్టలేదు. రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ కోసం పోరాటాలకు సిద్ధం కాలేదు.. ఎన్నికలు ఇంకా ఏడాదున్నా అధికారం కోసం అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు యాత్రలు చేపడుతున్నాయి. ఈ రాష్ట్రంలో వామపక్షాలు మాత్రమే విభజన హామీ అమలు చేయాలని రాష్ట్రం విడిపోయినప్పటి నుంచి రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయి. తాజాగా రాయలసీమ నుంచి 'ప్రత్యేక హోదా సాధన యాత్ర' శుక్రవారం తిరుపతికి చేరుకుంది. కేంద్రం కుట్రలను, వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరిస్తోంది.

జైళ్లకు, కేసులకు, ఈడి, ఐడి దాడులకు భయపడి ఆంధ్రాను మోసం చేసిన బిజెపిని పల్లెత్తుమాట అనకపోగా ఎవరికి వారు బిజెపి పంచన చేరేందుకు తహతహలాడుతున్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. ఏడాదిలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీ 'గడప గడపకూ ప్రభుత్వం' పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్, 'యువగళం' పేరుతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ 'వారాహి' పేరుతో యాత్రలు చేపడుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు అధికారమే ధ్యేయంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 3వేల కిలోమీటర్లకు పైగా యాత్రలకు శ్రీకారం చుట్టారు. అలివిగాని హామీలను గుప్పించారు. 'మాట తప్పను మడమ తప్పను' అని అధికారంలోకి వచ్చారు. తీరా నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు తప్ప రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని చేసింది లేదు. నిరుద్యోగులకు జాబ్‌చార్టు అమలు చేయలేదు. డిఎస్‌సి ప్రకటించలేదు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వలేదు. పిఆర్‌సి ప్రకటించలేదు. సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్ తెస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల ఎనిమిది నెలలయ్యింది. ఉద్యోగులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. పోలీసులను ఉసిగొల్పి వారిని జైలుపాలు చేశారు. ఉద్యమాన్ని నీరుగార్చేలా కుట్రలు చేశారు. టిటిడిలోని కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారు. 25 మంది ఎంపిలను గెలిపిస్తే ఢిల్లీలో కొట్లాడి 'ప్రత్యేక హోదా' తెస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి మూడున్నరేళ్లలో ఒక్కసారి కూడా కేంద్రాన్ని నిలదీసిన పాపాన పోలేదు. 'యువగళం' పేరుతో నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రలోనూ అధికారం కోసమే పాదయాత్రని మేధావులు అంటున్నారు. కొత్త రాష్ట్రాన్ని కాపాడే వ్యక్తి నారా చంద్రబాబునాయుడని నవ్యాంధ్ర ఏర్పడినపుడు రాష్ట్ర ప్రజలకు పట్టం కట్టారు. అయితే ఏ సందర్భంలోనూ కేంద్రాన్ని ప్రశ్నించలేదు. ఇక వారాహి యాత్రకు బయల్దేరుతున్న పవన్‌కల్యాణ్ 'బిజెపి' రోడ్డు మ్యాప్‌లోనే వెళుతున్నారని చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో ప్రధాన బూర్జువా పార్టీలైన వైఎస్ఆర్ కాంగ్రెస్, టిడిపి, జనసేనలు 'ప్రత్యేక హోదా' ఊసే ఎత్తని కేంద్రంపై కనీసం మాటమాత్రమైనా మాట్లాడే పరిస్థితులో ఆ పార్టీలు లేవు. రాష్ట్రాన్ని నిలువునా ముంచిన బిజెపి వైఖరేంటో నారా లోకేష్ 'యువగళం'లో చెప్పకుండానే జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం.

11న జాతీయ లోక్‌అదాలత్: డిఆర్ఓ

తహశీల్దారులతో మాట్లాడుతున్న డిఆర్ఓ రాజశేఖర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సుప్రీం కోర్టు, హైకోర్టు వారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 11న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ తెలిపారు. శనివారం జిల్లా సచివాలయంలోని డిఆర్ఓ ఛాంబర్‌లో ఫిబ్రవరి 11న నిర్వహించనున్న నేషనల్ లోక్‌అదాలత్ కార్యక్రమంపై పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో జి -సెక్షన్, భూసేకరణ విభాగానికి సంబంధించిన సూపరింటెండెంట్లు వాసుదేవన్, వెంకటేశ్వరన్‌తో పాటు తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ 11న నిర్వహించున్న జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమంపై ఈనెల 21న చిత్తూరు, తిరుపతి, రాయచోటి జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ఆక్రమణలు, పాసుబుక్‌లు, తదితరాలపై ప్రభుత్వంపై గానీ లేదా ప్రైవేట్ వ్యక్తుల మధ్య సమస్యల పై కోర్టు లలో కేసులు నమోదు చేసుకుని ఉంటారని, కొన్ని కారణాల వలన వారికి కేసుల పరిష్కారానికి సమయం పట్టే అవకాశం ఉందని, నేషనల్ లోక్‌అదాలత్ ద్వారా సత్వరపరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. లోక్‌అదాలత్ ద్వారా ఇరుకక్షిదారులు సమ్మతిస్తే అక్కడికక్కడే సమస్య శాశ్వతంగా పరిష్కారం అవుతుందని తదుపరి అప్పీలు కూడా ఉండదని తెలిపారు.

టిటిడిసి సెంటర్‌ను సందర్శించిన జాతీయ బృందం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు టిటిడిసి సెంటర్‌ను జాతీయ స్థాయి బృందం సభ్యులు శనివారం సందర్శించారు. శశిర్ కుమార్ సాహు, సత్యబ్రత్ బెహ్రా సీడాప్ డిఆర్‌డిఏ ద్వారా జిల్లాలో గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధితో కూడిన నైపుణ్యశిక్షణ అందించేందుకు ఉద్దేశింపబడిన దీనదయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియు - జికెవై) కేంద్రప్రభుత్వ పథకం అమలు తీరును జిల్లాలో పర్యటించి పరిశీలించారు. మొదటగా సీడాప్ డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో చిత్తూరు టిటిడిసిలో నడుపబడుతున్న సీడాప్ రీటైల్ ట్రినింగ్ సెంటర్‌ను సందర్శించి అక్కడ శిక్షణ పొందుతున్న నిరుద్యోగ గ్రామీణ యువతతో ముఖాముఖి నిర్వహించారు. శిక్షణలో వారు నేర్చుకుంటున్న కోర్సు వివరాలు, వారి కుటుంబ నేపథ్యం, శిక్షణా సమయంలో వారికి కల్పిస్తున్న ఉచితసౌకర్యాలు వంటివాటిని స్వయంగా యువతను అడిగి తెలుసుకున్నారు. శిక్షణా సంస్థలోని డిమైన్ రీటైల్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, వసతి గదులు పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. సీడాప్ డిఆర్‌డిఏ పర్యవేక్షణలో అపోలో మెడ్‌స్కిల్స్ సంస్థ ద్వారా నడపబడుతున్న డిడియు- జికెవై శిక్షణసంస్థను సందర్శించి పథకం అమలు తీరును పరిశీలించారు. బీఎంసీయు(బల్క్‌కలెక్షన్స్ సెంటర్)ను సభ్యులు పరిశీలించారు. రోజుకు మూడు వేల లీటర్ల పాల సేకరణ చిత్తూరు పరిసర గ్రామాల నుండి సేకరించడం జరుగుతున్నదని అధికారులు వివరించారు. పాల నాణ్యతను బట్టి మహిళా సంఘాల సభ్యులకు లీటరుకు రూ.40లకు ధర రావడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కేంద్రబంద సభ్యులతో పాటు డిఆర్‌డిఏ పీడీ తులసీ, జాబ్స్ డిస్టిక్ మేనేజర్ ఎం.సరితరెడ్డి, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల వర్గీకరణకు అవకాశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : రేషన్‌కార్డు, నవశకం పోర్టల్‌లో కుటుంబసభ్యుల వర్గీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. నవశకం పోర్టల్‌లో కుటుంబ సభ్యుల వర్గీకరణ (హౌస్ ఓల్డ్ మ్యాపింగ్‌లో స్ప్లిట్) ఆప్షన్‌ను ఏపీ సేవా పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చిందని, అవసరమున్నవారు వారి పరిధిలోని వార్డు సచివాలయంలో వార్డ్అడ్మిన్ కార్యదర్శి/ ఎడ్యుకేషనల్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వేరువేరుగా ఉంటున్నా పోర్టల్ ఒకే కుటుంబంగా నమోదు కావడం, ఇతరత్రా కారణాల రిత్యా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధరకాల సంక్షేమ పథకాల్లో అనర్హులుగా తేలుతున్నారని, ఈనేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ సభ్యుల వర్గీకరణకు అవకాశం కల్పించిందని, ఇందుకు ప్రభుత్వం నిర్దేశించిన పత్రాలతో సంబంధిత వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు.

బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు

పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అవగాహన: కలెక్టర్

బాల్యవివాహాల నియంత్రణపై అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో బాల్యవివాహాలు జరగకుండా సంబంధింత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలలో అవగాహన కల్పించాలని కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. శనివారం బాల్యవివాహాల నియంత్రణపై జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, సంబంధింతశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బాల్యవివాహాలకు అవకాశం ఉండే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో బాల్యవివాహాలు జరగడానికి గల పరిస్థితులు, కారణాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న సచివాలయ వ్యవస్థలోని సచివాలయ ఉద్యోగులు, వైద్యశాఖ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది మరింతగా విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. ప్రధానంగా బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు గురించి అవగాహన చాలా ముఖ్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఐసిడిఎస్ పిడి నాగశైలజ, జిల్లా క్షయవ్యాధి అధికారి డాక్టర్ రవిరాజు పాల్గొన్నారు.

చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

చిన్నపిల్లలు, నవజాతి శిశువుల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న నవజాతి శిశువుల ఆరోగ్య పరిరక్షణకు ఏర్పాట్లుపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవజాతి శిశువులు చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆసుపత్రిలో ప్రత్యేక బెడ్లను కేటాయించాలని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో జ్వరం కేసులు పెరుగుతూ ఉన్నాయని ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యుత్తమైన సేవలు అందించాలని తెలిపారు. జ్వరం కేసు నమోదు అయిన మండలాలలో తాగునీటిని పరీక్షించాలన్నారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ ఎల్ఎస్ నాయక్, అపోలో ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ సుధాకర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

ఉద్యమ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించండి

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు పిలుపు

ప్రజాశక్తి- పలమనేరు

సమావేశంలో మాట్లాడుతున్న నక్కా వెంకటేశ్వర్లు

ప్రజాతంత్ర హక్కుల్ని కాపాడుకోవడం కోసం యుటిఎఫ్, ఎస్‌టియు, ఎల్ఐసి, జేవివి, పిడిఎఫ్, వివిధ ప్రజాసంఘాలు బలపరిచిన ఉద్యమ అభ్యర్థులైన పి.బాబురెడ్డిని టీచర్ ఎమ్మెల్సీగా, మీగడ వెంకటేశ్వరెడ్డిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ప్రథమ ప్రాధన్యతా ఓటువేసి గెలిపించాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు కోరారు. శనివారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాలు, వివిధ ప్రజాసంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు, నిరుద్యోగుల సామాన్య ప్రజానీకం గొంతును శాసనమండలిలో వినిపించేది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే అని అన్నారు. ఇద్దరు అభ్యర్థులూ ఉద్యమనేపథ్యం ఉన్నవారు కనుక ఉపాధ్యాయ, నిరుద్యోగుల సమసల్యలను పరిష్కరించడంలో తమవంతు పాత్రను పోషిస్తారని అన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం పాతపెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏపీజీఎల్ఐ, పిపిలోన్లు, డిఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిపిఎస్ రద్దు కోసం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రమణ, ప్రకాష్, కృష్ణమూర్తి, ప్రసన్న కుమార్, ప్రజాసంఘాల నాయకులు ఓబుల్‌రాజు, గిరిధర్ గుప్తా, సుబ్రమణ్యం, మునిరాజు, కుమారస్వామిరెడ్డి, భువనేశ్వరి, ఈశ్వర్, డివి.మునిరత్నం, యుటిఎఫ్ నాయకులు బాబు, మునిరాజు, భాస్కరయ్య, సుబ్రహ్మణ్యం, నాగభూషణం, షణ్ముగం, శేఖర్ పాల్గొన్నారు.

రోజూ ఇళ్ల నిర్మాణ పనులు జరగాలి: కమిషనర్

జగనన్న గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న నగర కమీషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న హౌసింగ్ కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రతిరోజూ జరగాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కమిషనర్ నగర పరిధిలోని తిమ్మసముద్రం, మురుకంబట్టులోని జగనన్న హౌసింగ్ కాలనీల్లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. మార్చి 15కల్లా నిర్మాణాలు పూర్తి చేయాలని, ఇందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం లేఅవుట్ వారీగా నోడల్ అధికారులు, హౌసింగ్, అమినిటీ కార్యదర్శులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఉగాది నాటికి పూర్తిచేయాల్సిన గహాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. లబ్ధిదారులను, మేస్త్రీలను సమన్వయం చేసుకొని పనులు రోజూ వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు ఎసీపీ రామకష్ణుడు, డీఈ రమణ, హౌసింగ్ ఏఈ శ్రీధర్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా పారిశుధ్య కార్యక్రమాలు

నగరంలో పారిశుధ్య కార్యక్రమాలను మరింత మెరుగ్గా చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులకు ఆదేశించారు. శనివారం ఉదయం కమిషనర్ 38వ వార్డు పరిధిలో అబూబక్కర్ వీధిలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించాలని, ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించాలని ఆదేశించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య కార్మికులతో మాట్లాడారు. పుష్‌కాట్ చక్రాలను మరమ్మతులు చేయించాలని కార్మికులు కోరగా... కమిషనర్ సత్వరం స్పందించారు. పుష్‌కాట్‌లకు సత్వర మరమ్మతులు చేయించాలని, బిన్స్ సమకూర్చాలని ఎంహెచ్వోను ఆదేశించారు. ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, సిబ్బంది పాల్గొన్నారు.

'క్షయ' నిర్మూలనకు లక్ష విరాళం

క్షయ వ్యాధి నిర్మూలనకు విరాళం అందిస్తున్న ఐఎంఏ సభ్యులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో క్షయ నిర్మూలనకు, వ్యాధిగ్రస్తుల సంఖ్యను తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, అందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం చిత్తూరుకు చెందిన ఐఎంఎ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ నారాయణరెడ్డి, రమణారెడ్డిలు క్షయవ్యాధిగ్రస్తుల కోసం లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా టీబీ అధికారి డాక్టర్ రవిరాజుకు అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తుల కోసం ముందుకు రావడం మంచిదని మరింతగా సేవలు అందించేందుకు ముందుకు రావాలని తెలిపారు.

తాగునీటి ట్యాంకులు శుభ్రం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ కింద 10 రోజుల పాటు ప్రతి ఇంటిలో వ్యక్తిగతంగా నిర్మించుకున్న తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేసే ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులు దష్టి సారించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గడపగడపకు మన ప్రభుత్వం పనుల పురోగతి, పారిశుద్ధ్య నిర్వహణ సురక్షిత మంచినీటి సరఫరాకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ, సురక్షిత తాగునీరు సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. డ్రైనేజీలను శుభ్రం చేయాలనన్నారు. తాగునీటి సరఫరా పైపుల లీకేజీను నివారించాలని సూచించారు. వ్యక్తిగతంగా ప్రతి ఇంటిలో నిర్మించుకున్న తాగునీటి సంపులను శుభ్రం చేయించే క్షేత్రస్థాయిలో పది రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంజూరైన 2001 పనులలో 244 పనులు పూర్తి కాగా 719పురోగతి ఉన్నాయని, ఈ పనుల పురోగతికి సంబంధించి అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు పీఆర్ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి, సిపిఓ ఉమాదేవి, ట్రాన్స్కో ఎస్ఈ శ్రీహరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగ జ్యోతి, అధికారులు పాల్గొన్నారు

చింతమాకులపల్లె చెరువులో జంట ఏనుగులు

చెరువులో సేదతీరుతున్న జంట ఏనుగులు

ప్రజాశక్తి- వికోట: మండల పరిధిలోని అటవీ సరిహద్దు గ్రామం అయినటువంటి చింతమాకులపల్లి చెరువులో శనివారం జంట ఏనుగులు సేదతీరడాన్ని చూసేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నాయకనేరి అటవీప్రాంతం నుంచి వచ్చిన రెండు ఏనుగులు చింతమాకులపల్లి సమీపంలోని చెరువులోకి ప్రవేశించాయి. చెరువు నిండా నీళ్లు ఉండడంతో రెండు ఏనుగులు చెరువులో సేదతీరడాన్ని చుట్టుపక్కల రైతులు గమనించి గ్రామస్తులకు తెలియజేశారు. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామస్తులు ఈ దశ్యాన్ని చూసేందుకు ఎగబడ్డారు. అటవీ సరిహద్దు ప్రాంతంలోని గ్రామాల వైపు ఏనుగులు రావడంతో సమీప గ్రామప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అటవీశాఖ అధికారులు సత్వరం స్పందించి ప్రజలకు ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టం సంభవించకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

నిరాశ్రయులకు అన్నదానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలోని న్యూకైన కట్టువీధిలో వీధిలోని మెప్మా, నగరపాలక సంస్థ సహకారంతో సపోర్ట్ సంస్థ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గహంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ నిరాశ్రయులకు ఉచితంగా భోజనం ప్లేట్లు అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు నిరాశ్రయుల వసతి గహంలో అన్నదానం చేయడం భోజనం ప్లేట్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిర్వాహకులు జోసఫ్ రాజు మాట్లాడుతూ నిరాశ్రయులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించారని కోరారు. సిబ్బంది సెల్విబాబు, శశిరేఖ పాల్గొన్నారు.

మహిళలు సామాజిక చైతన్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మహిళలు సామాజిక అవగాహన పెంచుకోవాలని పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ యుగంధర్ అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్‌నగర్‌లోని కలంజం మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద వాగ్దాన్ కార్యక్రమం-2023 సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ యుగంధర్ మాట్లాడారు. మహిళలు నేటి సమాజానికి అనుగుణంగా సామాజిక విలువలను పెంచుకోవడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్థిక విషయాల్లో చాకచక్యంగా ఉంటూ ఆర్థిక అభివద్ధి సాధించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా హక్కులను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. కలంజం మహిళా సమాఖ్య చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ బాలగురవమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డాన్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్వయం సహాయక సంఘాలు ఏదో ఒక సామాజిక అంశానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మహిళల్లో సామాజిక అవగాహన పెంపొందించడంతోపాటు ఆర్థిక అభివద్ధికి తోడ్పడేలా బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించడం, పొదుపు సంఘాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు వనజమ్మ, కార్యదర్శి ప్రమీలా, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: లోకేష్‌బాబు కుప్పం యువగళం పాదయాత్ర సందర్భంగా పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం నాయకులు అచ్చెన్నాయుడు బహిరంగ క్షమాపణ చెప్పాలని పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ కోరారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నిస్వార్థంగా పోలీసులు సేవలందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంతో శ్రమిస్తూ పనిచేస్తున్న పోలీసులపై అచ్చెన్నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా తాను చేసిన అనుచితవ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ కోరాలన్నారు. అతని తీరుపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగుదేశం నాయకులు అచ్చెన్నాయుడు పోలీసులపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం బాధాకరమని విశ్రాంతి పోలీసు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మురళి అన్నారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీనియర్ ప్రజాప్రతినిధిగా ఉంటూ పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కడపనత్తం విద్యార్థులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ అండర్ -14 విభాగం పోటీలకు మండలంలోని కడపనత్తం జెడ్‌పి ఉన్నతపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందగోపాల్, పీడీ చిరంజీవి తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ గత వారం బివిఎన్‌ఆర్‌పేటలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో తమ పాఠశాలకు చెందిన సుప్రియ, నందిని, మధుమిత ప్రతిభచూపడంతో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. వీరు నేటి నుంచి కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంగారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు.

సచివాలయంలో ఎంపీడీవో తనిఖీలు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని వెజ్జుపల్లి ప్రాథమిక పాఠశాల, నెల్లపల్లి సచివాలయాలను అలాగే కొత్తగా జరుగుతున్న జగనన్న హౌసింగ్ నిర్మాణ పనులను ఎంపీడీవో శ్రీదేవి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు విద్యార్థులు వద్ద పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న వివిధ రకాల సేవలు గురించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని పూర్తయ్యాయి ఎన్ని పెండింగ్ పడిపోయాయనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్ర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సునీల్, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ప్రభుత్వమే ప్రతిగడప చెంతకు వస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు అన్నారు. శనివారం మండలంలోని సంక్రాంతిపల్లి సచివాలయంలోని గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం వాలంటరీ సచివాలయ వ్యవస్థను

నూతనంగా ప్రారంభించిందని, వీటి వలన ప్రజలకు అవసరమైన ప్రభుత్వ కార్యక్రమాలు సంక్షేమ ఫలాలు గురించి ప్రతిఒక్కరికీ ఇంటి వద్ద పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పాలకూర రామచంద్రరెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్‌ఎంపీపీ శిరీష్ రెడ్డి, జెడ్పిటిసి సోమశేఖర్ పాల్గొన్నారు.

మిరప సాగులో సస్యరక్షణ తప్పనిసరి

ప్రజాశక్తి - కార్వేటినగరం: మిరప సాగులో రైతులు సస్యరక్షణ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూధన్ రెడ్డి అన్నారు. శనివారం మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణంలో మిరప సాగు రైతులకు చీడపీడల నివారణపై ఏఓ హేమలత ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా జిల్లా ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ తామర పురుగులు ఆశించిన మిరప ఆకులపై బొబ్బలు ఏర్పడి ఆకు అంచులు పైకి ముడుచుకు పోతాయని వాటిని రీజెంట్ లేదా ఇకడాక్లోప్రడ్‌ను 40 నుంచి 50 గ్రామలను ఒక ఎకరాకు పిచికారి చేయాలన్నారు. అలాగే నల్లి ఆశించడం వల్ల మొక్కలు గిడుగుబారి కాడలు సాగివెలుగా మారి రాలిపోతాయని, ఆకులు తిరగబడి పడవ ఆకారంలో కనిపిస్తాయని దాని నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లీటరు నీరు లేదా స్పైరోమెసిఫిన్ 1 మిల్లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. అనంతరం చిత్తూరు జేఎటీసీ శాస్త్రవేత్త కే.రాఘవేంద్ర మాట్లాడుతూ తెల్ల దోమలు ఆశిస్తే మొక్కలు బలహీన పడి

గిడుగు బారి పోతాయని, నివారణకు డైఫెన్ ధ్యురాన్ 1.25 గ్రాములు లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రచనలో ఎంపీపీ లతబాలాజీ, సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథరెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఏఈవోలు గాయత్రి, హేమాద్రి, రైతు భరోసా సిబ్బంది వెంకటేష్, సుమ, కల్పన, మునిక్రిష్ణ, ఉద్యానశాఖ అధికారి లోకేష్, రైతులు పలువురు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన వేలంతో రూ.1.76 లక్షలు ఆదాయం

ప్రజాశక్తి - కార్వేటినగరం: ద్విచక్రవాహన వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.1.76 లక్షలు ఆదాయం వచ్చినట్లు చిత్తూరు ఎస్ఈబీ ఏఈఎస్ ఆయేషాబేగం తెలిపారు. శనివారం ఎక్సైజ్ కార్యాలయం ఆవరణంలో అక్రమంగా సారా తరలిస్తూ పట్టుబడిన ద్విచక్రవాహనాలను వేలం ఏఈఎస్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఈఎస్ ఆయేషాబేగం మాట్లాడుతూ కార్వేటినగరం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పాలసముద్రం, శ్రీరంగరాజపురం, కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల్లో అక్రమంగా సార తరలిస్తూ ఎక్సైజ్ అధికారుల దాడుల్లో పట్టుబడిన 22వాహనాలను వేలం వేయడం జరిగిందన్నారు. దీంతో ప్రభుత్వానికి ఒక లక్ష 76 వేల 700లు ఆదాయం వచ్చిందన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా

అక్రమంగా మద్యం, సారా అమ్మకాలు, తయారీలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించి యువత సహకరించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ నాగరాజు, ఎస్ఐలు జయశంకర్, భాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు



ప్రజాశక్తి- కార్వేటినగరం: టీటీడీ అనుబంధమైన రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు చేపట్టారు. అనంతరం ఉభయదేవేరులతో పాటు స్వామివారిని పట్టువస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే 6గంటల నుంచి 8 గంటల మద్య రుక్మిణీ, సత్యభామలతో పాటు శ్రీవేణుగోపాలస్వామి వారిని తిరుచివాహనంపై కొలువు దీర్చి మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో టీటీడీ సూపరింటెండెంట్ రమేష్‌బాబు, ఆలయ అధికారి సురేష్ కుమార్ షరాబ్ గణేష్, అర్చకులు నారాయణదాసరి, గోపాలాచారి కిరణ్ భట్టాచార్యులు, పలువురు టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఏడు వాహనాల్లో విహరించిన లక్ష్మీనారాయణుడు

గంగాధరనెల్లూరు: వేపంజేరిలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి శనివారం ఏడు వాహనాల్లో విహరించి భక్తులకు కనువిందుగా గావించారు. సూర్యప్రభ వాహనం, శేష వాహనం, అశ్వవాహనం, హంస వాహనం, గరుడ వాహనం హనుమంత వాహనం, చంద్రప్రభ వాహనాలపై ఉత్సవ మూర్తులను అధిరోహించి భక్తులకు దర్శనం కలిగించారు. భక్తులకు ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. హోమం పూజలకు బెంగళూరు సిటీకి చెందిన నితీష్‌రెడ్డి కుటుంబసభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. తిరుపతి జిల్లా ఏఎస్పి రాధాకృష్ణన్, తిరుపతి వుడ్ల్యాండ్ హోటల్ యజమాని కృష్ణభట్ దంపతులు, చెన్నైకి చెందిన భాస్కర్, రిటైర్డ్ ఎంపీడీవో రఘుపతి దంపతులు, ఆలయ మేనేజర్ వెంకటేశులురెడ్డి పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి -పాలసముద్రం: మండల పరిధిలోని జగనన్న కాలనీలో గహనిర్మాణాల పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో ఎస్.విద్యావతి తెలిపారు. శనివారం వెంగళరాజు కుప్పం పంచాయతీలోని జగనన్న లేఔట్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జగనన్న కాలనీలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, తాగునీరు, సిసిరోడ్లు వంటివాటిపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మండల విస్తరణ అధికారి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుధా, ఇంజనీరింగ్ అసిస్టెంట్ యశ్వంత్, గహనిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

జగనన్న 'గోరుముద్ద' పరిశీలన

ప్రజాశక్తి- పలమనేరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోను, బాలికల ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద అమలు తీరును జిల్లా ఎపిసి రమణారెడ్డి శనివారం పరిశీలించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద నూతన మెనూకు సంబందించి, సమ్మేటివ్ అస్సెస్మెంట్ పేపర్ల మూల్యాంఖనం, ఆన్లైన్లో నమోదు, నాడు- నేడు పనులు, బడిబయట పిల్లలకు సంబంధించి టీచర్స్‌కు, సిఆర్‌పిలకు కొన్ని ముఖ్యమైన సూచనలు అందజేశారు. అనంతరం అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతప్తిని వ్యక్తం చేశారు. ఎంఈవో లీలారాణి పాల్గొన్నారు.

కొండారెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి- పలమనేరు: వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ హెూసూర్ వారి సహకారంతో శనివారం పలమనేరు రూరల్ మండలంలోని జరవారిపల్లె గ్రామానికి చెందిన ఆర్.కొండారెడ్డికి సోషల్ సర్వీసెస్ కింద డాక్టరేట్ ప్రదానం చేశారు. యోగి వేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వైస్‌ప్రెసిడెంట్‌గా కొండారెడ్డి ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ హెూసూర్ వారు గుర్తించారు. అందువలన ఆయనకు డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ గుర్తింపు రావడం పట్ల ఆయన స్నేహితులు శ్రేయోభిలాషులు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఆర్‌సిరెడ్డి కళాశాలలో....

ఎనర్జీ కన్జర్వేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): డాక్టర్ ఆర్‌సిరెడ్డి డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, ఏపీఎస్సిహెచ్ఈ వారి సౌజన్యంతో ఎనర్జీ కన్జర్వేషన్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఆర్‌సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని కళాశాలలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. హెచ్ఓడి సత్యవతి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుధారాణి, టీచింగ్ అసిస్టెంట్ ఓబులేషు, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

104 వైద్య సేవలు సద్వినియోగం

ప్రజాశక్తి- యాదమరి: ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్యసేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని బుడితిరెడ్డిపల్లి గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ 104 వైద్యసేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా చివరి శనివారం మీ గ్రామానికి వైద్య బందం వచ్చి ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందించడం జరుగుతుందని లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల చెంతకి వైద్యం వెళ్లేలా ఈ నూతన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు చిన్న చిన్న వ్యాధులకు వారి గ్రామాల్లోని చికిత్సలు చేసి మందులు పంపిణీ చేసేందుకే ఈకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. యాదమరి కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 104 ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ సేవలు కింద 14 రకాల వైద్యపరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లోనే చేస్తారన్నారు. అలాగే 67 రకాల మందులను వివిధ వ్యాధులకు అందించడం జరుగుతుందన్నారు. అధిక రక్తపోటు చక్కర వ్యాధి కలవారికి నెలకు సరిపడా మాత్రలు ఇక్కడే అందించడం జరుగుతుందని ఆయన వివరించారు. మెయిల్ హెల్త్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి ఎం పి ఎల్ హెచ్ ఓ విష్ణు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌కు గీత కార్మికుల వినతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్‌కు గీత కార్మికులు వినతిపత్రాన్ని అందించారు. శనివారం యువగళం పాదయాత్రలో శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ శివపురం వద్ద బిసిలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ ఈడిగ బిసి సాధికార సమితి అధ్యక్షులు బుసా నాగరాజగౌడ్ గీత కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మద్యంషాపుల్లో 25 శాతం ఈడిగ గీత ఉపకులాలకే కేటాయింపు చేయాలని, 45 సంవత్సరాలు నిండిన వారికి రూ.5వేలు పింఛను మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు. దీనిపై నారా లోకేష్ స్పందించి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుపరుస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చినవారిలో కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ జెడ్‌పి గౌడ్, చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర ఈడిగ బిసి సాధికారత సభ్యులు చంద్రశేఖర్, నాయకులు శివశంకర్ గౌడ్, మురగేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, నారాయణ మూర్తిగౌడ్, సుధాకర్ గౌడ్, రెడ్డప్ప గౌడ్ పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ ఈవోగా మణి



ప్రజాశక్తి- కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరం ఈవోగా విధులు నిర్వహిస్తున్న పీఎన్ మణి ఉత్తమ ఈవొగా చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, డీఆర్డీఏ పీడీ తులసి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీయమని సర్పంచ్ ధనంజయవర్మ అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో ఉత్తమ ఈవోగా ఎంపికైన మణిని దుశాలువలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విధినిర్వాహణలో అంకిత భావంతో పనిచేసి ఉత్తమ పంచాయతీగా చేయడం వల్లే ఈవోకు ఉత్తమ అవార్డును అందుకున్నారని ప్రతి ఒక్కరూ ఈవోను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

భూరక్ష పథకం రీ సర్వేపై సమీక్ష

తిరుపతి టౌన్ : భూహక్కు పత్రాలు స్వచ్ఛీకరణ ఉండాలని జేసీ డికె బాలాజీ అన్నాఉ. రీ సర్వే గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వ్యాలీడేషన్ 9(2) నోటీసులు, అప్పీల్స్ పై, అసైన్మెంట్ భూముల వివరములు చేపట్టవలసిన కార్యాచరణ పై శనివారం కలెక్టరేట్ నందు సమావేశ మందిరంలో తిరుపతి జాయింట్ కలెక్టర్ డి .కె బాలాజీ సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు దాదాపు 100 సంవత్సరాల తరువాత మనం అందిస్తున్న భూ హక్కు పత్రాలు స్వచ్ఛీకరణ ఉండాలని అన్నారు. అలాగే రీ - సర్వేల్లో వచ్చే సమస్యలను గురించి చర్చిస్తూ నివత్తి చేశారు. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస రావు, సర్వే లాండ్ రికార్డ్ స్ ఏ డి పి. జయరాజ్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 41 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Piler
Rep., by its Legal Officer ..Disputant
And:
S. Hafeez & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.2

To
2. S. Khadar Basha, S/o S. Rahamath Basha, Working as Conductor, APSRTC, Piler, Chittoor District, Residing at D.No. 2-812/1, RTC Nallagutta, Piler, Chittoor District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 74 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-1
Rep., by its Legal Officer ..Disputant
And:
A. Vemaiah & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.3

To
3. M. Chandra Sekhar, S/o Late M.V Ramana, Working as AR Head Constable(AR H.C. No:2853), AR 6th Platoon, Chittoor Town, Mandal and District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE -PILER.
O.S. NO. 111/2018

State Bank of India, Piler. ...Plaintiff
Vs
Sri M. Deva Harsha Reddy and another. ...Defendants

SUMMONS TO DEFENDANT

Sri M. Deva Harsha Reddy, S/o Krishna Reddy, Door No.3-665, Ist Floor, L.B.S. Road, Piler and also residing at Bodireddigaripalli Village, Motumallella Post, Rompicherlla Mandal, Chittoor District.
Sir,
Please take notice that the above plaintiff filed the above suit against you for recovery of the loan amount before the above court and the said case is posted to 03-03-2023 at 10:30 A.M.for your appearance either in person or through an advocate and to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.
//By order of the Court//
G. SIVA KUMAR REDDY,
Advocate,
Piler - 517214.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE - PILER.
O.S. NO.57/2018

Smt J. Indravathamma. ...Plaintiff
Vs
Sri G. Munaswamy Reddy. ...Defendant

SUMMONS TO DEFENDANT

Sri G. Munaswamy Reddy, S/o Ramachandra Reddy, residing at KothaIndlu, MothiNagar, M.B.T. Colony, Punganuru, Chittoor District (Defendant).
Sir,
Please take notice that the above plaintiff filed the above suit against you for recovery of amount before the above court and the said case is posted to 24-02-2023 at 10:30 A.M. for your appearance either in person or through an advocate and to file your objections if any. Otherwise the matter will be decided ex-parte.
//By order of the Court//
G. SIVA KUMAR REDDY,
Advocate,
Piler - 517214.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE'S COURT,CHITTOOR
O.E.P. No.40 of 2016
O.S. No. 111 of 2010

Between
P.Govardhana Chetty ...Decree Holder
And
Rajanikanth ...Judgment Debtor

NOTICE TO THE JUDGEMENT DEBTOR

To
RAJANIKANTH,
S/o K.Subramanyam Chetty, Chittapara Village,Gudipala Mandal, Chittoor District
Sir,Please take notice that the above case O.E.P.No. 40/2016 in O.S.No.111/2010 is posted to 13-02-2023 for your apperance. Hence you are hereby directed to appear before the said court on 13-02-2023 at 10-30 A.M, without fail either in person or through an Advocate and to file counter otherwise the matter will be decided exparte.
Sd/- M.OMKARA VINOD
Advocate for Decree Holder
D.No.10-106,Gandhi Road Extention
Chittoor, Cell : 94403 60170

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 47 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Tirupati-2
Rep., by its Legal Officer ..Disputant
And:
M. Subramanyam & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.3

To
3. K. Deva Kumar, S/o K. Narayana, Working as Police Constable (3954), Yeeravaripalem Police Station,Chittoor District. Residing at Police Quarters, Yeeravaripalem,Chittoor District.
Sir,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 33 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
P. Prasanna & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.3

To
3. T. Bala Krishna, S/o T. Venakatappa, Working as Senior ALP, Mechanical Department, South Central Railway, Guntakal Division, Anathapur District, Residing at D.No.4-67, Aravapalli, Singirigunta, Punganur, Chittoor District.
Sir's,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 36 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
S. Bharathi & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 1 and 2

To
1. S. Bharathi, W/o R. Ramamurthy, Working as SG Teacher, Residing at D.No. 9- 13, Vinayaka Nagar, Check Post, Kadiri Road, Mulakalachervu, Chittoor District.
2. R. Ramamurthy, S/o R. Narayana, Working as School Assistant, ZP high School, Mudaramdoddi Village, V.Kota Mandal, Chittoor District, Residing at D.No. 9-13, Vinayaka Nagar, Check Post, Kadiri Road, Mulakalachervu, Chittoor District.
Sir/ Madam,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 37 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli
Rep., by its Legal Officer ..Disputant
And:
B. Srinivasulu & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 4

To
4. B.Sankaraiah, S/o B.Peddavenkataraman, Working as Police Constable, residing at D.No. 3-7, Nagiripalli, Pettegada, Kalikiri Mandal, Chittoor District.
Sir/ Madam,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC.No. 40 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Chittoor
Rep., by its Legal Officer ..Disputant
And:
S. Manjula & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO.1 and 3

To
1. S. Manjula, W/o. M. Sivaji, Residing at D.No. 2-53, Agaramangalam Village, G.D. Nellore Mandal, Chittoor District.
3. V.S. Dasaradhan, S/o. V.C. Sampath , Working as Village Revenue Officer , Gudipala, Chittoor District. Residing at D.No. 2-51, Agaramangalam Village, G.D. Nellore Mandal, Chittoor District.
Sir/ Madam,
Please take notice that the above case is posted to 17-02-2023 for your appearance. You may appear either in person or through an advocate on 17-02-2023 at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 17-02-2023
Sd/-
SRI. M. RAJESH, M.COM., LLB., ADVOCATE ; TIRUPATI

దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ ప్రస్తుత తిరుపతి జిల్లా, పూర్వం నెల్లూరు జిల్లా, బందెలదొడ్డి వీధి, కాశిపేట, డోరు నెంబర్.13-414, వెంకటగిరి టౌన్ మరియు మండలం కాపురాస్తులు **బోగా చిన్న చెంచయ్య గారి కుమారుడు బోగా చెంచు ఈశ్వర బాబు** నాకు యిచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా..,

నా క్లయింట్ ది.18-01-2023 సం॥రం॥ తేదిన మండల తహసీల్దార్ ఆఫీసు వద్ద గల జిరాక్స్ సెంటర్ వద్ద జిరాక్స్ తీయించు నిమిత్తం వెళ్ళు చుండగా దారిమార్గములో నా క్లయింటు తన తండ్రి గారైన బోగా యానాది శెట్టి గారి కుమారుడు బోగా చిన్న చెంచయ్య గారి పేరున గల దస్తావేజులు:
1) దస్తావేజు నెం. 293/2004, సబ్-రిజిస్ట్రార్, వెంకటగిరి, తేది.28-04-2005,
2) దస్తావేజు నెం. 293/2004, సబ్ రిజిస్ట్రార్, వెంకటగిరి తేది.06-05-2004 వాటి యొక్క ఒరిజినల్ దస్తావేజులు, వాటి లింకు దస్తావేజులు, మరియు నా క్లయింట్ బోగా చెంచు ఈశ్వర బాబు పేరున గల దస్తావేజు నెం. 3705/2010, సబ్-రిజిస్ట్రార్, శంషాబాద్, హైదరాబాద్, తేది.21-12-2010 తాలూకు ఒరిజినల్ దస్తావేజు కాపీలు పడిపోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనను దొరికినచో సహాయము చేయమని కోరి ప్రార్థించుచున్నాను.

పార్టీ చిరునామా
బోగా చెంచు ఈశ్వరబాబు
తండ్రి: చిన్న చెంచయ్య, వెంకటగిరి.
సెల్: 94407 34802

అడ్వకేట్ చిరునామా
దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ
తాడేపల్లిగూడెం-534101. సెల్: 94407 14445